VC NEWS

# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ శనివారం 17 మే 2025

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 300

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

రెండోరోజు పుణ్యస్నానం ఆచరించిన భట్టి దంపతులు

# ముగిసిన కాళేశ్వరం కమిషన్ విచారణ

## ప్రభుత్వానికి నివేదిక ఇచ్చేందుకు కసరత్తు



హైదరాబాద్:కాళేశ్వరంపై విచారణ చేస్తున్న కమిషన్ తన విచారణ పక్రియను పూర్తి చేసింది. రాష్ట్ర ప్రభుత్వానికి అందించాల్సిన నివేదికను జస్టిస్ పీసీ ఘోష్ ఇప్పటికే సిద్ధం చేస్తున్నారు. నివేదికకు తుది మెరుగులు దిద్ది ఈనెల మూడో వారంలో రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ తన నివేదికను సమర్పించనుంది.మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ఆనకట్టలకు సంబంధించిన లోపాలు, వైఫల్యాలపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గతేడాది నుంచి విచారణ చేస్తోంది. బ్యారేజీల డిజైన్, నిర్మాణం, నాణ్యత, నిర్వహణ అంశాలపై కమిషన్ విచారణ జరిపింది. సాంకేతిక, ఆర్థిక, విధానపరమైన అంశాలపై ఇంజినీర్లు, ఉన్నతాధికారులు, ఇతరులను విచారించింది. వారి నుంచి అఫిడవిట్లు- తీసుకొని వాటి ఆధారంగా క్రాస్ ఎగ్జామినేషన్ చేసింది. కాగ్, విజిలెన్స్, ఎన్డీఎస్ఏ నివేదికలను కూడా కమిషన్ పరిశీలించింది. అన్ని అంశాలను కమిషన్ పరిగణనలోకి తీసుకొంది. గత ప్రభుత్వంలో

ఉన్న పెద్దలు కేసీఆర్, హరీశ్‌రావు, ఈటల రాజేందర్‌ను కూడా విచారణకుపిలవాలని కమిషన్ మొదట భావించింది. అయితే, ప్రస్తుత పరిస్థితుల్లో వారిని విచారణకు పిలవాల్సిన అవసరం లేదన్న అభిప్రాయానికి కమిషన్ వచ్చినట్టు- సమాచారం.



## రాష్ట్రంలో పెరుగుతున్న

# విద్యుత్ డిమాండ్

2లో

- వచ్చే మూడేళ్లలో మరింతగా పెరిగే ఛాన్స్
- డిమాండ్‌కు అనుగుణంగా ఉత్పత్తికి లక్ష్యం
- ట్రాన్స్‌ఫార్మర్లు, సబ్‌స్టేషన్ల అప్‌గ్రేడేషన్‌పై దృష్టి
- ఫ్యూచర్ సిటీలో అండర్ గ్రౌండ్ విద్యుత్
- స్మార్ట్ పోల్స్ వినియోగంపై దృష్టి సారించాలి
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ స్పష్టీకరణ





2లో..

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే



2లో..

## ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

ఆర్మీకి కృతజ్ఞతగా నేడు బిజెపి తిరంగా యాత్ర

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



అందం.. ఆరోగ్యం.. ఆహ్లాదం ప్రపంచ సుందరి పోటీదారులు వైద్య పర్యాటకంలో భాగంగా శుక్రవారం హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీ(ఏఐజీ) ఆసుపత్రిని సందర్శించారు.

## వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

సిరిసిల్లలో భూభారతిపై అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి

2లో



## సైబర్ సెల్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు



హైదరాబాద్: మాజీ మంత్రి హరీష్‌రావు నివాసానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వెళ్లారు. సుమారు రెండు గంటల పాటు హరీష్‌తో భేటీ అయ్యారు. ఇటీవల అస్వస్థతకు గురైన హరీష్ రావు తండ్రి ఆరోగ్య వివరాలను కేటీఆర్ అడిగి తెలుసుకున్నారు. కోకాపేట హరీష్‌రావు నివాసంలో సమావేశమైన ఇరువురు నేతలు.. తాజా రాజకీయ పరిస్థితులపై చర్చించారు.హరీష్ రావు పార్టీ మారతారన్న ప్రచారంపై సైబర్ సెల్‌కు బీఆర్ఎస్ నేతలు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. తాను పార్టీ లైన్ దాటనని ఇటీవల హరీష్‌రావు ప్రకటించారు. కేసీఆర్ నాయకత్వంలో పనిచేస్తానని హరీష్‌రావు మరోసారి స్పష్టం చేశారు. కేటీఆర్‌కు పార్టీ పగ్గాలు అప్పగించిన కానీ.. పని చేస్తానని హరీష్‌రావు తెలిపారు. వరంగల్ సభ తర్వాత పార్టీలో హరీష్‌రావు ప్రాముఖ్యత తగ్గిందంటూ జరుగుతున్న తప్పుడు ప్రచారంపై బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మండిపడుతోంది. దీంతో నేరుగా హరీష్ రావుతో మాట్లాడి సమస్యకు ఫుల్ స్టాప్ పెట్టాలనే ఉద్దేశ్యంతోనే కేటీఆర్ సమావేశమైనట్లు సమాచారం.

## తడిసిన ధాన్యాన్నీ కొనుగోలు చేయాలి

హైదరాబాద్: జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామాల్లో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియను పర్యవేక్షించాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలో అక్కడక్కడా కురుస్తున్న వర్షాలకు తడిసిందని భావిస్తున్న ధాన్యాన్ని కూడా ప్రభుత్వ మద్దతు ధరతో కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. యాసంగి ధాన్యం కొనుగోళ్లు ఇప్పటికే 50 లక్షల టన్నులు దాటాయని వెల్లడించారు. ఈ మేరకు ధాన్యం కొనుగోళ్లపై సచివాలయం నుంచి జిల్లాల కలెక్టర్లతో శుక్రవారం మధ్యాహ్నం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌర సరఫరాలశాఖ ముఖ్యకార్యదర్శి డీఎస్ చౌహాన్, డైరెక్టర్ ప్రసాద్‌తో పాటు మార్కెటింగ్, వ్యవసాయ శాఖాధికారులు పాల్గొన్నారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ... “ధాన్యం కొనుగోలులో రానున్న



10 నుంచి 12 రోజులు అత్యంత కీలకం. అధికారులంతా అప్రమత్తంగా ఉండాలి. 2022-23 రబీ సీజన్‌లో మే 15 నాటికి 25.35 లక్షల టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరిగాయి. 2023-24 అదే రబీలో 32.93 లక్షల టన్నుల కొనుగోళ్లు జరిగాయి. ఈ ఏడాది రబీలో మే 15 నాటికి కొనుగోళ్లు ఏకంగా 50 లక్షల టన్నులకు చేరాయి. రైతులపై రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అనుకూల విధానాల ఫలితాలను ఈ ధాన్యం కొనుగోళ్లు ప్రతిబింబిస్తున్నాయి. ఈ సీజన్‌లో 70 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యం కాగా, ఇప్పటికే 71 శాతం మేర కొనుగోలు ప్రక్రియను పూర్తి చేశాం. పెరిగిన ధాన్యం దిగుబడికి అనుగుణంగా 8,348 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతోపాటు అక్కడి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల్ని ఏర్పాటుచేశాం.

గత రబీ సీజన్‌తో పోల్చి చూస్తే ఈ రబీలో అదనంగా 1,311 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశాం. ధాన్యం కొనుగోళ్ల అంశంలో జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని నివారించేలా చర్యలు చేపట్టి రైతులకు భరోసా కలిగించాలి. వారిలో విశ్వాసం కలిగించాలి. క్షేత్రస్థాయిలోని వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి” అని అధికారులకు ఉత్తమ్ సూచించారు. తెల్లరేషన్ కార్డుల జారీ అంశంపై స్పందిస్తూ అర్హుల దరఖాస్తుల పరిశీలన తుది దశకు చేరిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 90 లక్షల రేషన్ కార్డుల ద్వారా 2.82 కోట్ల మంది లబ్ధి పొందుతున్నారని మంత్రి వివరించారు.

# ఆపరేషన్ సిందూర్ విజయోత్సవం

హైదరాబాద్: భారత్‌పై దాడి చేస్తే ప్రతిదాడి ఎలా ఉంటుందో ఆపరేషన్ సిందూర్ ద్వారా పాకిస్థాన్‌కు నిరూపించామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. పాక్ దిక్కుతోచని స్థితిలో కాళ్ల బేరానికి వచ్చిందని అన్నారు. దాని వైమానిక స్థావరాలు భారత్ దాడిలో ధ్వంసం అయ్యాయని అన్నారు. ఉగ్రవాదులకు ఊతమిస్తే ఇక పాక్ అంతుచూస్తామని ప్రధాని మోడీ హెచ్చరించారని అన్నారు.



ప్రధాని మోదీ ఉగ్రవాదుల అంతు చూస్తున్నారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. పాక్‌తో పోరులో భారత సైన్యం చరిత్ర రాసే ప్రయత్నం చేసిందని పేర్కొన్నారు. భాజపా నిర్వహించే తిరంగా యాత్రలో అందరూ పాల్గొనాలని కోరారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ బేస్ నుంచే ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసింది. పాక్ ఆర్మీకి చెందిన 11 కీలకమైన స్థావరాలను మన దేశ సైనికులు ధ్వంసం చేశారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో శనివారం సాయంత్రం ట్యాంక్‌బండ్ వద్ద తిరంగా యాత్ర నిర్వహిస్తున్నాం. అంబేడ్కర్ విగ్రహం నుంచి మిలటరీ ట్యాంక్ వరకు ఈ యాత్ర ఉంటుందన్నారు. అనేక మంది ప్రముఖులు ఈ యాత్రలో పాల్గొనబోతున్నారు. రాజకీయాలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ తిరంగా యాత్రలో ఎమ్మెల్యేలు, యువత, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఇది సైనికులకు ఆత్మస్థయిర్యం నింపేలా, వారికి మద్దతుగా చేస్తున్నదని అన్నారు. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. ఇకపోతే ఈ దాడితో భారత సైనికపాటవాన్ని ప్రపంచం గుర్తించిందని అన్నారు.

## కొనసాగుతున్న సరస్వతీ పుష్కరాలు

కాళేశ్వరం: కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దంపతులు శుక్రవారం సరస్వతి పుష్కరాలల్లో పుణ్యస్నానం చేశారు. పుష్కరాలకు వెళ్లిన భట్టి దంపతులకు వేద పండితులు, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఘన స్వాగతం పలికారు. అనంతరం త్రివేణి సంఘమంలో భట్టి దంపతులు పుణ్యస్నానం ఆచరించారు. తర్వాత సరస్వతి మాత నదికి ప్రత్యేక పూజలు చేసి పట్టు చీరతో సారే అప్పుజేప్పారు. భట్టి సరస్వతి నది హారతి కార్యక్రమంలో పాల్గొని వీక్షించారు. భట్టి పర్యటన నేపథ్యంలో పోలీసులు భారీ భద్రత ఏర్పాటు- చేశారు.

గురువారంనుంచి సరస్వతి పుష్కరాలు ప్రారంభమైన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. సీఎంకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సరస్వతి నదిలో మంత్రులతో కలిసి రేవంత్ రెడ్డి పుణ్యస్నానమాచరించారు. తర్వాత ఏకశిలా విగ్రహాన్ని ఆవిష్కరించి.. సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు చేశారు. కాగా, ఈ నెల 15 నుంచి 26 వ తేదీ వరకు 12 రోజులపాటు- సరస్వతీనది పుష్కరాలు వైభవంగ జరుగనున్నాయి . ఈ సమయంలో సరస్వతి నదితీరంలో పితృదేవతలకు పిండ ప్రదానం చేస్తారు. ఏ నదిలో పుష్కరాలు జరుగుతున్నాయో ఆ నదిలో పవిత్ర స్నానాలు ఆచరిస్తే పాపాల నుంచి విముక్తి కలుగుతుందని పండితులు చెబుతున్నారు. ప్రస్తుతం సరస్వతి నది పుష్కరాలకు సిద్దమవుతుంది. తెలంగాణలోని కాళేశ్వరంలో సరస్వతినదిలో పవిత్ర స్నానాలు చేసేందుకు లక్షలాది మంది భక్తులు సిద్ధమవుతున్నారు. ఈ పుష్కరాలు కాళేశ్వరం ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను పెంచుతుంది. -టె-oపుల్ టూరిజంపై తెలంగాణ ప్రభుత్వం చూపిస్తున్న ఆసక్తిని కూడా ప్రతిబింబించే అవకాశం ఉంది. భక్తులు ఎలాంటి ఇబ్బంది పడకుండా అన్ని ఏర్పాట్లు- చేస్తామని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది.

తెలంగాణా రాష్ట్రంలోని కాళేశ్వరంలోని త్రివేణీ సంగమంలోను సరస్వతీ నదీ పుష్కరాలు జరుగుతాయి.

## వేములవాడలో సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్

సిరిసిల్ల: వేములవాడకి కొత్తగా సబ్ రిజిస్టర్ ఆఫీస్ మంజూరు చేస్తామని మంత్రి పొంగులేటి

శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సిరిసిల్లలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి చట్టం నలుగురి మధ్యలో నలుగురి కోసం మాత్రమే తయారు చేశారని.. భూ భారతి మాత్రం పేదల చట్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా దేశ వ్యాప్తంగా మన భూ భారతి చట్టం మోడల్‌గా తీసుకునే విధంగా ఉంటుందన్నారు. ధరణి చట్టంతో అనాడు పేద ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ప్రతి భూ సమస్యను పరిష్కారమే విధంగా భూ భారతి చట్టం రూపొందించామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 283 సర్వేయర్‌లు ఉన్నారు. కొత్తగా 6 వేల మంది సర్వేయర్లు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. 953 రెవెన్యూ గ్రామాల్లో వీఆర్ఎస్, వీఆర్వోలు ఉండే వారని.. బీఆర్ఎస్ వల్ల వాళ్లంతా రోడ్ల పాలయ్యారని విమర్శించారు. ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని నియమిస్తున్నామని చెప్పారు. అనాడు భూ సమస్య వస్తే కోర్టుకి వెళ్లాల్సి ఉండేదని.. కానీ ఇప్పుడు మన దగ్గరే సమస్య పరిష్కారం చేసుకోవచ్చని అన్నారు. సిరిసిల్ల జిల్లాలో 1500 అప్లికేషలు వచ్చాయని.. అవి జూన్ 2 వరకు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయన్నారు. మీ సమస్యలు చెబితే రెవెన్యూ అధికారులు మీ దగ్గరికే వస్తారని.. ఇందిరమ్మ ప్రభుత్వంలో చిత్తశుద్ధితో సమస్యల పరిష్కారం జరుగుతుందని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు జాగ్రత్తగా ఉండాలని.. రైతులను ఇబ్బంది పెట్టవద్దు, మీరు కూడా రైతు బిడ్డలేనని అన్నారు. ఏ అధికారి అయినా రైతులను ఇబ్బంది పెడితే వారిపై చర్యలు తీసుకునే విధంగా చట్టం ఉందని గుర్తు చేశారు.

## వానాకాలం పంటలకు సన్నద్ధత



హైదరాబాద్:వానాకాలం పంటల సాగుకు సన్నద్ధంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులను ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. అన్ని జిల్లాల్లో సాగు విస్తీర్ణానికి సరిపడేన్ని విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. నకిలీ విత్తనాలు, రైతులను మోసం చేసే కంపెనీలు వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించే వ్యాపారులపై ఉక్కుపాదం మోపాలని సీఎం అధికారులను ఆదేశించారు. కల్తీ, నకిలీ విత్తనాల దందాను అరికట్టేందుకు అన్ని జిల్లాల్లో కలెక్టర్లు, పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లాల వారీగా వ్యవసాయ శాఖ, పోలీస్ విభాగం సంయుక్తంగా టాస్క్ ఫోర్స్ దాడులు నిర్వహించాలని, రాష్ట్ర సరిహద్దులు అన్ని చోట్ల టాస్ఫోర్స్ నిఘా ఉంచాలని చెప్పారు. రైతులను మోసం చేసే వారిపై కఠినంగా వ్యవహరించాలని అధికారులను సీఎం హెచ్చరించారు. ఎవరెవరు కల్తీ విత్తనాలు విక్రయిస్తున్నారు, ఎక్కడ నిల్వలులున్నాయ.. ఎక్కడ నుంచి రవాణా అవుతున్నాయనే వివరాలన్నీ అధికారులకు సమాచారం ఉందని, ఎవరినీ ఉపేక్షించకుండా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. నకిలీ దందా చేసే వ్యాపారులపై పీడీ యాక్ట్ కేసులు పెట్టాలన్నారు. విత్తనాలు, ఎరువులకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో మాట్లాడాలని సీఎస్ రామకృష్ణారావును సీఎం ఆదేశించారు. సచివాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వానాకాలం పంటల సాగుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమా[ర]రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్కుమార్ సుల్తానియా, వ్యవసాయశాఖ కార్యదర్శి రఘునందన్ రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపితో పాటు- ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఇప్పటికే అన్ని జిల్లాల్లో సరిపడే విత్తనాలు, ఎరువులు అందుబాటు-లో ఉన్నాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఈ సీజన్లో వరి, పత్తి సాగు విస్తీర్ణం ఎక్కువగా ఉంటు-oదని, రైతుల నుంచి డిమాండ్ ఉన్న అన్ని కంపెనీల విత్తనాలు మార్కెట్లో ఉన్నాయని చెప్పారు. ఎరువులు, విత్తనాల గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ముఖ్యమంత్రి రైతులకు భరోసానిచ్చారు. ఈసారి రుతుపవనాలు ముందే వస్తుండటంతో, రాష్ట్రంలోనూ వానలు ముందుగానే కురిసే అవకాశముందని వాతావరణ శాఖ చేసిన సూచనలను రైతులు గమనించాలన్నారు. అందుకు అనుకూలంగా సరైన అదనులో పంటలు వేసుకోవాలని, నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దని రైతులను అప్రమత్తం చేశారు. ప్యాక్డ్ విత్తనాలు తప్ప లూజ్ విత్తనాలు కొనుగోలు చేయవద్దని, విత్తన పాకెట్లు- ఎత్తున

కొనేటప్పుడు తప్పకుండా బిల్లును, పాకెటున పంట కాలం ముగిసేంత వరకు భద్రపరుచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. నకిలీ కంపెనీలు, కల్తీ విత్తనాల బారిన పడి రైతులు మోసపోకుండా పెద్ద

అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖకు ఆదేశించారు.

## మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్నదే రేవంత్

హైదరాబాద్:మంత్రివర్గ విస్తరణ జరగకుండా అడ్డుకుంటున్నదే సిఎం రేవంత్ రెడ్డి అని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కొత్త మంత్రివర్గ విస్తరణను అడ్డుకుంటున్న సూత్రధారి, కుట్రదారుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. శుక్రవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రం దివాలా తీసిందని సీఎం ప్రకటించినా కూడా.. డిప్యూటీ- సీఎం భట్టి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సీఎం, భట్టికి విభేదాలు ఉన్నాయన్నారు. ఉద్యోగుల విషయంలో రేవంత్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి వర్గంలో విబేధాలు వచ్చాయని తెలిపారు. ముఖ్యమంత్రికి మంత్రులు మద్దతుగా లేరన్నారు. రాష్ట్రంలో ఫైనాన్షియల్ ఎమర్జెన్సీని పెట్టి సంక్షేమ పథకాలు, ఉద్యోగుల బకాయిలు ఎగ్గొట్టేందుకు చూస్తున్నారని విమర్శించారు. ఆర్థిక ఎమర్జెన్సీ స్టేట్‌మెంట్‌ను మిగతా మంత్రులు వ్యతిరేకిస్తున్నారని.. మంత్రి మండలి రెండుగా చీలిందంటూ వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రికి హైకమాండ్‌కు గ్యాప్ కంటిన్యూ అవుతోందన్నారు. అందుకే మొన్న రాహుల్ గాంధీ హైదరాబాద్ వచ్చినా కూడా రేవంత్‌ను పలకరించలేదని తెలిపారు. రేవంత్ వ్యాఖ్యలు పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో లేకుండా చేసేలా ఉన్నాయని బహిరంగగానే కాంగ్రెస్ నేతలు మాట్లాడుతున్నారని చెప్పారు.

ఫైనాన్సియల్ ఎమర్జెన్సీ పెట్టాలనే ఆలోచనతోనే చీఫ్ సెక్రటరీగా రామకృష్ణ నియామకం జరిగిందన్నారు. మంత్రులకు సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని తెలిపారు. రివ్యూస్ అన్నీ కూడా ముఖ్యమంత్రి నివాసంలో పెట్టడంతో సీనియర్ మంత్రులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కొన్ని శాఖల్లో రేవంత్ జోక్యం చేసుకోవడం మంత్రులకు నచ్చడం లేదని చెప్పుకొచ్చారు. భూముల వ్యవహారంలో సీఎం, రెవెన్యూ మినిస్టర్‌కు గ్యాప్ పెరిగిందని స్పష్టం అవుతోందని ఆయన అన్నారు. మంత్రి వర్గంలో అనుకూలం కంటే వ్యతిరేక మంత్రులే ఎక్కువ అని రేవంత్ భావిస్తున్నారని... అందుకే మంత్రి వర్గ విస్తరణను ముఖ్యమంత్రి ఆపుతున్నారని వ్యాఖ్యలు చేశారు. కేబినెట్ విస్తరణ రేవంత్‌కు ఇష్టం లేదన్నారు. తనకు అనుకూలమైన వారికి మంత్రి పదవులు వచ్చే ఛాన్స్ లేదని.. తన దగ్గరున్న ముఖ్యమైన శాఖలు కొత్త వారికి వెళ్తే .. ఆ శాఖలపై పట్టు- పోతుందనే భయం రేవంత్‌కు ఉందని అన్నారు. బీసీలకు పనికి రాని శాఖలు (దేవాదాయ , ఆర్టీసీ) ఇచ్చారని మండిపడ్డారు. మంత్రి పదవులపై ఆశావహులను రెచ్చగొట్టి ముఖ్యమంత్రి రేవంత్ కన్ఫ్యూస్ చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి మీద వస్తోన్న అనేక ఆరోపణల ఫైల్ రాహుల్ దగ్గర ఉందంటూ ఏలేటి మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

## అకాల వర్షాలతో కుదేలు !



ఏ ప్రభుత్వం వచ్చినా అన్నదాతలను ఆదుకోవడం లేదన్నది అర్థం అయ్యింది. అకాల వర్షాలతో పంటలు నష్టపోయి రైతులు లబోదిబోమంటున్నా అధికారులు మాత్రం రైతుల వద్దకు వెళ్లడం లేదు. మార్కెట్ కమిటీలు ఉన్నా ఉత్తిదే అని తేలింది. మంత్రులు ప్రకటనలకే పరిమితం అయ్యారు. ఇటీవల ధాన్యం అకాల వర్షాలకు పూర్తిగా తడిసిపోయింది. అలాగే ధాన్యం కొనుగోళ్లు చురుకుగా సాగడం లేదు. గత ప్రభుత్వం ప్రచారార్భాటం చేసిందే తప్ప కొనుగోళ్లపై చిత్తశుద్ధి ప్రకటించలేదు. ఇప్పుడేమో ధర్నాలు, ఆందోళనలకు బిఆర్ఎస్ పిలుపునివ్వడం సిగ్గుచేటు. ఇకపోతే కాంగ్రెస్ కూడా అదే దారిలో నాడుస్తోంది. క్షేత్రస్థాయిలో మార్కెటింగ్ సిబ్బందిని పంపి ధాన్యం మొత్తాన్ని కొనేలా ప్రణాళికలు సిద్దం చేయలేదు. దీంతో ఆరుగాలం కష్టపడి పండించిన పంటను అమ్ముకోవడం అన్నదాతలకు కష్టంగా మారింది. ఇప్పటికే ధరల హెచ్చు తగ్గులతో తీవ్రంగా నష్టపోతుండగా, పంటను అమ్ముకోలేని పరిస్థితి నెలకొంది. వరి, వేరుశనగ, జొన్న,మక్క జొన్న ఇలా పంట ఏదైనా కొనుగోళ్లు సక్రమంగా లేవు. మిల్లుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో రైతులు ఆందోళనకు

దిగుతున్నారు. కొన్నిచోట్ల రైతులు మార్కెట్ కార్యాలయానికి వెళ్లి అధికారులకు ఫిర్యాదు చేయగా వ్యాపారులను అడగాలని సూచించారు.

## రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్



హైదరాబాద్ వచ్చే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని, అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఈ మేరకు సబ్‌స్టేషన్లు అప్‌గ్రేడ్ చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. విద్యుత్‌శాఖపై ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఆయన సమీక్ష నిర్వహించారు. భవిష్యత్‌లో డేటా సెంటర్ల హబ్‌గా హైదరాబాద్ మారబోతోంది. విద్యుత్ లైన్ల ఆధునికీకరణపై దృష్టి సారించాలి. ఫ్యూచర్‌సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, లైన్లు, స్తంభాలు కనిపించకూడదు. గ్రేటర్ పరిధిలో స్మార్ట్‌పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఓఆర్ఆర్‌లో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఈ ఏడాది విద్యుత్ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరినట్లు-అధికారులు సీఎంకు తెలిపారు. గతేడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందన్నారు. 2025-26లో విద్యుత్ డిమాండ్ 18,138 మెగావాట్లకు పెరుగుతుందని, 2034-35 నాటికి విద్యుత్ డిమాండ్ 31,808 మెగావాట్లకు చేరుతుందని అధికారులు వివరించారు. ఈ క్రమంలో విద్యుత్ శాఖపైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ ఏడాది అత్యధికంగా 17,162 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుందని సీఎంకి అధికారులు వివరించారు. గత ఏడాదితో పోల్చితే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగింది అన్నారు. 2025-26లో 18,138 మెగావాట్లకు డిమాండ్ పెరుగు తుందని అంచనా వేశారు. 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు విద్యుత్ డిమాండ్ చేరుకుంటుందని పేర్కొన్నారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నట్లు- ముఖ్యమంత్రికి వివరించారు.

ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. వచ్చే మూడేళ్లలో ప్రభుత్వం తీసుకువచ్చే ప్రతిష్టాత్మక ప్రాజెక్టుల వల్ల విద్యుత్ డిమాండ్ పెరుగుతుంది అన్నారు. విద్యుత్ అవసరాల కోసం ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో నిర్మించే నీటిపారుదల ప్రాజెక్టుల విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలి.. రైల్వే లైన్లు, మెట్రో, ఇతర మాస్ ట్రాన్స్ పోర్టులకు విద్యుత్ అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి అన్నారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు- ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను లెక్కలోకి తీసుకోవాలి.. కొత్తగా ఏర్పాటు- చేయబోయే డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు కావాల్సిన విద్యుత్ ను దృష్టిలో పెట్టు-కుని ముందుకు కొనసాగాలని చెప్పుకొచ్చారు. భవిష్యత్తులో హైదరాబాద్ డేటా సెంటర్ల హబ్ గా మారబోతుంది.. హైదరాబాద్ లో డేటా సిటీ ఏర్పాటు చేయబోతున్నా మని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు. అయితే, రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్ షిప్ లకు కావాల్సిన విద్యుత్ అవసరాలపైన హెచ్ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్ పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా సబ్ స్టేషన్లను అప్ గ్రేడ్ చేసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ల ఆధునీకరణ పైనా దృష్టి సారించాలి.. ఫ్యూచర్ సీటీలో పూర్తి భూగర్భ

విద్యుత్ లైన్లు ఏర్పాటు- చేయాలని ఆయన తెలిపారు. ఫ్యూచర్ సిటీలో విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్స్ బహిరంగంగా కనిపించడానికి వీలులేదు.. హై టెన్షన్ లైన్లను కూడా అక్కడి నుంచి తరలించాల్సి ఉంటుందని అన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో స్మార్ట్ పోల్స్ ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు- చేయాలని సూచించారు. అలాగే, సెక్రటె-రియట్, నెక్లస్ రోడ్, కేబీఆర్ పార్కు లాంటి ప్రాంతాల్లో స్మార్ట్ పోల్స్ ను అందుబాటులోకి తీసుకు రావాలని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

## 23 నిమిషాల్లో పాక్‌కు చుక్కలు చూపించాం



భుజ్: పాకిస్థాన్‌తో సైనిక ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టిన వేళ రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం గుజరాత్‌లోని భుజ్ వైమానిక స్థావరాన్ని సందర్శించారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో సైనికులపై ఆయన ప్రశంసల వర్షం కురిపించారు. పాకిస్థాన్ ఎన్నోఏళ్లుగా పెంచి..పోషిస్తున్న ఉగ్రవాదాన్ని భారత సైన్యం కేవలం 23 నిమిషాల్లో తుడిచి పెట్టేసిందన్నారు. మన సైనికుల పరాక్రమం చూసి దేశ, విదేశాల్లోని భారతీయులు గర్విస్తున్నారని తెలిపారు. మన బ్రహ్మోస్ క్షిపణి శక్తిని దాయాది దేశం కూడా అంగీకరించిందని పేర్కొన్నారు.మసూద్ అజార్‌కు పాక్ రూ.14 కోట్ల పరిహారంప్రస్తుత సమయంలో పాకిస్థాన్‌కు సాయంపై ఐఎంఎఫ్ పునరాలోచించాలని ఈ సందర్భంగా రాజ్‌నాథ్ కోరారు. ఐఎంఎఫ్ ఆర్థిక సాయాన్ని ఉగ్రవాదానికి మౌలిక సదుపాయాలు సమకూర్చేందుకు ఉపయోగిస్తారని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌లో ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలను పునర్నిర్మించడానికి జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్‌కు రూ.14 కోట్ల ఇస్తున్నట్లు పాక్ ప్రభుత్వం ప్రకటించిందని తెలిపారు. పాక్‌కు నిధులు మంజూరు చేస్తే పరోక్షంగా ఉగ్రవాదాన్ని ప్రోత్సహించినట్లే అవుతుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు.ఇది ట్రైలర్ మాత్రమే.భారత్- పాకిస్థాన్ కాల్పుల విరమణపై రాజ్‌నాథ్ మాట్లాడుతూ.. “అటువైపు నుంచి ఎలాంటి ఘర్షణలు తలెత్తకపోతే మంచిదే. కానీ కాల్పుల విమరణ ఉల్లంఘన జరిగితే వారికి కఠినమైన శిక్ష తప్పదు. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగిసిపోలేదు. ఇప్పటివరకు జరిగింది కేవలం ట్రైలర్ మాత్రమే. సరైన సమయంలో పూర్తి సినిమా చూపిస్తాం” అని వ్యాఖ్యానించారు.

వేగుచుక్క



## భూగర్భ విద్యుత్ లైన్లు.. కరెంట్ పోల్స్, టవర్స్ కనిపించొద్దు

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఫ్యూచర్ సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. విద్యుత్ టవర్లు, పోల్స్ కనిపించకుండా, హై టెన్షన్ లైన్లు తరలించాలని సూచించారు. రాబోయే మూడేళ్లలో పెరిగే విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని, నీటిపారుదల, రవాణా అవసరాలు పరిగణనలోకి తీసుకోవాలని అధికారులకు తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్, ఔటర్ రింగ్ రోడ్డులో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి చర్యలు చేపట్టాలన్నారు.

తెలంగాణ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీని ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాలుగో నగరాన్ని అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా ఫ్యూచర్ సిటీ నిర్మాణంలో విషయంలో సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. ఫ్యూచర్ సిటీలో పూర్తిగా భూగర్భ విద్యుత్ లైన్లు ఏర్పాటు చేయాలన్నారు. అక్కడ విద్యుత్ టవర్లు, పోల్స్, లైన్లు బహిరంగంగా కనిపించకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. హై టెన్షన్ లైన్లను కూడా తరలించాలని సూచించారు.

హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ శాఖ సమీక్షలో సీఎం పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో నిర్మించనున్న నీటిపారుదల ప్రాజెక్టులు, రైల్వే లైన్లు, మెట్రో, ఇతర రవాణా వ్యవస్థల విద్యుత్ అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రాబోయే మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరగనుందని, అందుకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్, ఇతర కార్పొరేషన్లలో విద్యుత్ అవసరాలను అంచనా వేయాలని, భవిష్యత్తులో ఏర్పాటు చేయనున్న డేటా సిటీ, డేటా సెంటర్లు, పారిశ్రామిక వాడలకు అవసరమైన విద్యుత్‌ను దృష్టిలో ఉంచుకోవాలని సీఎం అధికారులకు స్పష్టం చేశారు.

హైదరాబాద్ రీజనల్ రింగ్ రోడ్డు పరిధిలో నిర్మించే రేడియల్ రోడ్లు, శాటిలైట్ టౌన్‌షిప్‌లకు అవసరమైన విద్యుత్‌పై హెచ్‌ఎండీఏతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్‌లను అప్‌గ్రేడ్ చేయడం, విద్యుత్ లైన్ల ఆధునీకరణపై దృష్టి సారించాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌లో స్మార్ట్ పోల్స్‌ను ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేయాలన్నారు. సెక్రటేరియట్, నెక్లెస్ రోడ్, కేబీఆర్ పార్కు వంటి ప్రాంతాల్లో వీటిని ప్రారంభించాలని సీఎం సూచించారు. 160 కిలోమీటర్ల అవుటర్ రింగ్ రోడ్డులో సోలార్ విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని, జీహెచ్‌ఎంసీ పరిధిలోని ఫుట్‌పాత్‌లు, నాలాల్లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి అవకాశాలను పరిశీలించాలని ఆదేశించారు.

గత ఏడాదితో పోలిస్తే విద్యుత్ డిమాండ్ 9.8 శాతం పెరిగిందని.. ఈ ఏడాది గరిష్టంగా 17,162 మెగావాట్లకు చేరుకుందని అధికారులు సీఎంకు తెలిపారు. 2025-26లో డిమాండ్ 18,138 మెగావాట్లకు, 2034-35 నాటికి 31,808 మెగావాట్లకు చేరుకునే అవకాశం ఉందని అంచనా వేశారు. ఎలాంటి అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ అందిస్తున్నామని అధికారులు సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.

## క్రెడిట్ కార్డు బిల్లు కోసం వెళితే..



హైదరాబాద్: మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధి జవహర్ నగర్‌లో క్రెడిట్ కార్డు బకాయిల కోసం వెళ్లిన రికవరీ ఏజెంట్‌పై నందివర్ధన్ రావు అనే వ్యక్తి తన పెంపుడు కుక్కను ఉసిగొల్పాడు. కుక్క దాడిలో తీవ్రంగా గాయపడిన ఏజెంట్ సత్యనారాయణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

హైదరాబాద్ మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్ నగర్‌లో దారుణ ఘటన చోటు చేసుకుంది. క్రెడిట్ కార్డు బిల్లు కోసం వెళ్లిన లోన్ రికవరీ ఏజెంట్‌పై ఒక వ్యక్తి తన పెంపుడు కుక్కను ఉసిగొల్పాడు. దీంతో సదరు ఆ ఏజెంట్ తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుడు రక్తమోడుతూ నేరుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఫిర్యాదు చేయడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసుల కథనం ప్రకారం.. జవహర్ నగర్‌కు చెందిన నందివర్ధన్ రావు అనే వ్యక్తి ఓ ప్రైవేటు బ్యాంకు నుంచి తీసుకున్న క్రెడిట్ కార్డుకు సంబంధించి దాదాపు రూ. 2 లక్షల బకాయిలు చెల్లించాల్సి ఉంది. చాలా కాలంగా బకాయిలు చెల్లించకపోవడంతో బ్యాంకుకు చెందిన రికవరీ ఏజెంట్ సత్యనారాయణ (38) గురువారం అమీర్‌పేట నుంచి నందివర్ధన్ రావు ఇంటి చిరునామాను వెతుక్కుంటూ వెళ్లాడు.

సత్యనారాయణ ఫస్ట్ ఫ్లోర్‌లో నందివర్ధన్ రావు గురించి ఆరా తీయగా.. వారు పై అంతస్తులో ఉంటారని సమాధానం వచ్చింది. దీంతో సత్యనారాయణ రెండో ఫ్లోర్ వెళ్లాడు. అక్కడ నందివర్ధన్ రావు గురించి అడగ్గా.. ఇంట్లో ఎవరూ లేరని ఓ బాలుడు చెప్పాడు. పలుమార్లు తిరిగినా ఫలితం లేకపోవడంతో విసిగిపోయిన రికవరీ ఏజెంట్.. 'ఇంట్లో ఉంచుకుని అబద్ధాలు ఎందుకు చెబుతున్నారని అసహనం వ్యక్తం చేస్తూ కిందకు దిగి వెళ్ళిపోసాగాడు. అయితే సత్యనారాయణ కిందకు దిగుతున్న సమయంలో నందివర్ధన్ రావు తన పెంపుడు కుక్కను ఒక్కసారిగా అతనిపైకి ఉసిగొల్పాడు. ఊహించని ఈ దాడితో సత్యనారాయణ భయపడ్డాడు. కుక్క తనపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో ఆగ్రహానికి గురై నందివర్ధన్ రావుతో గొడవకు దిగాడు.

ఇద్దరి మధ్య మాటమాట పెరిగి అది కాస్తా ఘర్షణకు దారితీసింది. తన యజమానిపై దాడి జరుగుతుండటాన్ని చూసిన పెంపుడు కుక్క.. సత్యనారాయణ కాళ్లను, పిక్కలను కొరికి తీవ్రంగా గాయపరిచింది. కుక్క కాటుతో తీవ్రంగా గాయపడిన సత్యనారాయణ రక్తమోడుతూ అక్కడి నుంచి తప్పించుకొని మధురానగర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాడు. జరిగిన సంఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

# 60 ఏళ్లు దాటిన వారికి.. పైసా ఖర్చు లేకుండానే..

హైదరాబాద్: గాంధీ ఆసుపత్రిలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా జెరియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేశారు. వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించడమే ఈ వార్డుల ప్రధాన లక్ష్యం. చాలా మంది వృద్ధులు ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఖర్చుతో కూడుకున్న చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. వారికి ఈ జెరియాట్రిక్ వార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి. అయితే.. ఈ వార్డుల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం.. ఆసుపత్రి యాజమాన్యం సరైన ప్రచారం చేయకపోవడం వల్ల చాలా మంది వృద్ధులు సాధారణ వార్డుల్లోనే చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో జెరియాట్రిక్ వార్డుల గురించి ప్రజలకు అవగాహన కల్పించడం చాలా అవసరం.

వృద్ధుల ఆరోగ్య సంరక్షణ కోసం గాంధీ ఆసుపత్రిలో ప్రత్యేకంగా జెరియాట్రిక్ వార్డులను ఏర్పాటు చేశారు. వృద్ధాప్యంలో వచ్చే ఆరోగ్య సమస్యలకు ప్రత్యేక చికిత్స అందించడమే ఈ వార్డుల ప్రధాన లక్ష్యం. చాలా మంది వృద్ధులు ప్రైవేట్ ఆసుపత్రులలో అధిక ఖర్చుతో కూడుకున్న చికిత్సలు చేయించుకోలేక ఇబ్బంది పడుతున్నారు. వారికి ఈ జెరియాట్రిక్ వార్డులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయి.

గాంధీ ఆసుపత్రిలో ఒక 60 ఏళ్ల వృద్ధుడు అనారోగ్యంతో చేరగా.. వైద్యులు అతన్ని జెరియాట్రిక్ వార్డులో చేర్చారు. అక్కడ అతనికి 20 రోజులుగా అన్ని రకాల చికిత్సలు అందుతున్నాయి. అయితే ఆ వార్డులో అతను ఒక్కడే ఉన్నాడు. గాంధీ ఆసుపత్రిలో వృద్ధుల కోసం ప్రత్యేక వార్డులు ఉన్నాయని చాలా మందికి తెలియకపోవడమే దీనికి కారణం.



జెరియాట్రిక్ వార్డులలో వృద్ధులకు శారీరకంగా, మానసికంగా సాంత్వన చేకూరుస్తూ వైద్య సేవలు అందిస్తారు. మహిళలు, పురుషుల కోసం ప్రత్యేకంగా 20 పడకల వార్డులను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో అన్ని వయసుల వారికి చికిత్స అందిస్తున్నారు. అయితే సాధారణ వార్డుల్లో వృద్ధులకు ప్రత్యేక శ్రద్ధ కష్టమవుతోంది. ఈ సమస్యను అధిగమించడానికి జెరియాట్రిక్ వార్డులను ప్రారంభించారు.

ఇక్కడ వృద్ధులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడంతో పాటు, వారి ఆహారం విషయంలో కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ వార్డులలో వృద్ధుల కోసం ప్రత్యేక వైద్య సదుపాయాలు ఉన్నాయి. ఇక్కడ వృద్ధుల కోసం యోగా, ధ్యానం వంటివి కూడా ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వం ఈ సేవలను మరింత మంది వృద్ధులకు చేరేలా చర్యలు తీసుకోవాలి.

ప్రస్తుతం పురుషుల వార్డులో ఒకరు చికిత్స పొందుతుండగా, మహిళల వార్డు మొత్తం ఖాళీగా ఉంది. జెరియాట్రిక్ వార్డుల గురించి ప్రజలకు అవగాహన లేకపోవడం.. ఆసుపత్రి యాజమాన్యం సరైన ప్రచారం చేయకపోవడం వల్ల ఈ పరిస్థితి నెలకొంది. సాధారణ వార్డుల వద్ద వృద్ధులు గంటల తరబడి ఓపీ సేవల కోసం వేచి ఉండటం గమనార్హం. ఈ నేపథ్యంలో జెరియాట్రిక్ విభాగంలో పనిచేసేందుకు ప్రొఫెసర్, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లతో పాటు సీనియర్, జూనియర్ వైద్యులు, 30 మంది స్టాఫ్ నర్సులు, ఫిజియోథెరపిస్టులను నియమించే ప్రక్రియను ఆసుపత్రి యాజమాన్యం చేపట్టింది.

# కేంద్రం.. తెలంగాణకు రూ.1,487 కోట్లు ప్రకటన..

తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి రూ.1,487.76 కోట్లు కేటాయించనున్నట్లు ప్రకటించింది. మార్చి 15న ఢిల్లీలో జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. సమగ్ర శిక్షా అభియాన్ పథకం పాఠశాల విద్యను సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపొందించబడింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం వంటి కార్యక్రమాలు చేపడుతారు.

కేంద్ర ప్రభుత్వం సమగ్ర శిక్షా అభియాన్ పథకం కింద తెలంగాణ రాష్ట్రానికి రూ.1,487.76 కోట్లు కేటాయించనున్నట్లు ప్రకటించింది. మార్చి 15న ఢిల్లీలో జరిగిన ప్రాజెక్ట్ అప్రూవల్ బోర్డు సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను రాష్ట్ర అధికారులు కేంద్రం నుండి రూ.2,000 కోట్లు కేటాయించాలని కోరగా.. గత సంవత్సరం కంటే తక్కువ నిధులు మంజూరు చేయడం జరిగింది.

2024-25 విద్యా సంవత్సరంలో కేంద్రం రాష్ట్రానికి రూ.1,945 కోట్లు కేటాయించేందుకు అంగీకరించింది. సమగ్ర శిక్షా అభియాన్ పథకం పాఠశాల విద్యను సమగ్రంగా అభివృద్ధి చేసే లక్ష్యంతో రూపొందించబడింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, ఉపాధ్యాయుల శిక్షణ, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం వంటి



కార్యక్రమాలు చేపడుతారు.

కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గించడం రాష్ట్రంలోని పాఠశాల విద్యపై ప్రభావం చూపే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ నిధులను ఏయే కార్యక్రమాల కోసం ఉపయోగిస్తుందో తెలియాల్సి ఉంది. నిధుల తగ్గింపునకు గల కారణాలను కేంద్ర ప్రభుత్వం వెల్లడించలేదు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంతో చర్చలు జరిపి అదనపు నిధులు పొందే అవకాశం ఉంది. సమగ్ర శిక్షా అభియాన్ అనేది భారత ప్రభుత్వం ప్రారంభించిన ఒక విద్యా కార్యక్రమం. ఇది పాఠశాల విద్యను సమగ్రంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది. ఈ పథకం కింద ప్రీ-స్కూల్ నుండి 12వ తరగతి వరకు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం, పాఠశాల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ పథకం మూడు ప్రధాన కార్యక్రమాలను కలిపి రూపొందించబడింది. సర్వ శిక్షా అభియాన్ రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ టీచర్ ఎడ్యుకేషన్.

సర్వ శిక్షా అభియాన్ లో.. 6-14 సంవత్సరాల మధ్య వయస్సు గల పిల్లలందరికీ ఉచిత నిర్బంధ విద్యను ప్రాథమిక హక్కుగా మార్చేందుకు ఈ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. భారత రాజ్యాంగంలోని 86వ సవరణ ద్వారా ప్రాథమిక విద్యను సార్వత్రీకరణ చేయడానికి అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రభుత్వం దీన్ని ఒక ప్రతిష్టాత్మక కార్యక్రమంగా చేపట్టింది.

రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్ భారతదేశంలో మాధ్యమిక విద్యను అభివృద్ధి చేయడం దీని ప్రధాన లక్ష్యం. 2009 లో ప్రారంభించబడిన ఈ పథకం విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొచ్చింది. విద్య ద్వారా అవకాశాలను మెరుగుపరచాలనే లక్ష్యంతో, భారతీయ విద్యార్థుల విద్యను అన్ని విధాలుగా ప్రోత్సహించడానికి ఇది కృషి చేస్తుంది. ఉపాధ్యాయ విద్య ఇది విద్యార్థులను ఉపాధ్యాయులుగా తయారు చేసే ప్రక్రియ. ఈ శిక్షణలో ఉపాధ్యాయులు తమకు కావలసిన జ్ఞానం, నైపుణ్యాలు, వైఖరులు మరియు బోధనా పద్ధతులను నేర్చుకుంటారు. తద్వారా వారు తరగతి గదిలో, పాఠశాలలో మరియు సమాజంలో సమర్థవంతంగా పనిచేయడానికి సిద్ధమవుతారు.

## నీ భర్తకు విడాకులు ఇచ్చి నాతో వచ్చేయ్..

సంగారెడ్డి: అక్రమ సంబంధాలు పెను విషాదాలకు దారి తీస్తున్నాయి. కుటుంబ సభ్యుల గురించి ఏ మాత్రం ఆలోచన చేయకుండా.. ప్రియుడి లేదా ప్రియుడితో వెళ్లిపోతున్నారు. దీంతో వాళ్లనే నమ్ముకొని ఉన్న కుటుంబీకులు రోడ్డున పడుతున్నారు. ఆత్మహత్యలకు సైతం పాల్పడు తున్న వారు నేటి సమాజంలో పెరిగిపోతు న్నారు. అక్రమ సంబంధాల వల్లనే పరువు హత్యలు కూడా పెరిగిపోతున్నాయి.

ఇటీవల సంగారెడ్డి జిల్లాలో సంచలనంగా మారిన సంఘటన తన ఇద్దరు పిల్లలను చంపి.. పదో తరగతి క్లాస్‌మెట్‌లో వెళ్లిపోవాలని చూసిన ఆమె భాగోతం అంతా భయటపడింది. అన్యం పుణ్యం ఎరుగని పాపం ఆ పసికూనల ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. వీటి అన్నింటికి కారణం అక్రమ సంబంధాలు పెరిగిపోవడమే. తాజాగా ఇటువంటి ఘటనే జూబ్లిహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకంది. అయితే ఇక్కడ వేరొకరి భార్యతో అక్రమ సంబంధం పెట్టు కున్న అతడు బెదిరింపులకు దిగుతున్నాడు.

జూబ్లీహిల్స్‌లో జరిగిన ఒక సంఘట నలో.. వివాహేతర సంబంధం ఒక వ్యక్తి బెదిరింపులకు దారితీసింది. ఒక హెూటల్ వ్యాపారి భార్య గతంలో మహ్మద్ ఇప్తికార్ అహ్మద్‌తో కొంతకాలం సంబంధం కొనసాగించి.. ఆ తర్వాత తన తప్పు తెలుసుకుని భర్త వద్దకు తిరిగి వచ్చింది. అయితే.. ఇప్తికార్ అహ్మద్ ఆమెను వేధించడం మొదలుపెట్టాడు. అతను హెూటల్ వ్యాపారికి ఫోన్ చేసి అతని భార్యతో తనకున్న అసభ్యకరమైన ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించాడు.

భయపడిన భర్త అతనికి ఏం కావాలో అడిగాడు. ఇప్తికార్ అహ్మద్ బంజారా హిల్స్‌లోని నీలోఫర్ కేఫ్ వద్దకు రమ్మని చెప్పాడు. అక్కడకు వెళ్ళిన తర్వాత.. ఇప్తికార్ మరొక వ్యక్తితో కలిసి వచ్చి తన దగ్గర వీడియోలు ఉన్నాయని బెదిరించడం మొదలుపెట్టాడు. అతను హెూటల్ వ్యాపారిని అతని భార్యకు విడాకులు ఇచ్చి తనకిచ్చి పెళ్లి చేయమని డిమాండ్ చేశాడు.. లేకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించాడు. ముగ్గురు పిల్లలున్నారని అర్థం చేసుకోవాలని భర్త వేడుకున్నాడు. చివరకు రూ. కోటి నష్టపరిహారం ఇస్తే వీడియోలు, ఫోటోలు డిలీట్ చేస్తానని ఇప్తికార్ చెప్పాడు. దీంతో బాధితుడు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ప్రాణహిత-గోదావరి లోయలో అద్భుతం..

జయశంకర్ భూపాలపల్లి: తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో 23 కోట్ల సంవత్సరాల క్రితం నాటి డైనోసార్ అవశేషాలు కనుగొనబడ్డాయి. ఈ ఆవిష్కరణతో తెలంగాణ చరిత్ర మరో ప్రాచీన యుగానికి చెందినదని వెల్లడైంది. ప్రాణహిత-గోదావరి లోయలో బయటపడిన ఈ రాక్షసబల్లి అవశేషాలు ట్రయాసిక్ యుగానికి చెందిన హేరెరాసారియా జాతికి చెందినవని శాస్త్రవేత్తలు నిర్ధారించారు. మాంసాహారి అయిన ఈ డైనోసార్ దక్షిణ అమెరికా వెలుపల కనుగొనడం ఇదే మొదటిసారి. దీనికి 'మలేరిరాప్టర్ కుట్టి' అని పేరు పెట్టారు. శాస్త్రవేత్తలు జరిపిన పరిశోధనల్లో 23 కోట్ల సంవత్సరాల క్రితం నాటి డైనోసార్ అవశేషాలు బయటపడ్డాయి. దీనితో తెలంగాణ చరిత్ర మరో ప్రాచీన యుగానికి చెందినదని వెల్లడైంది. ప్రాణహిత-గోదావరి లోయలోని అన్నారం గ్రామంలో 1980లలో బయటపడిన ఈ రాక్షసబల్లి అవశేషాలు ట్రయాసిక్ యుగానికి చెందిన హేరెరాసారియా జాతికి చెందినవని శాస్త్రవేత్తలు నిర్ధారించారు.

మాంసాహారి అయిన ఈ డైనోసార్ దక్షిణ



అమెరికా వెలుపల కనుగొనడం ఇదే మొదటిసారి. ఈ డైనోసార్‌కు 'మలేరిరాప్టర్ కుట్టి' అని పేరు పెట్టారు. మలేరి ఘాట్ల వద్ద ఈ అవశేషాలు లభించడంతో ఆ ప్రాంతం పేరును, కనుగొన్న శాస్త్రవేత్త తారావత్ కుట్టి పేరును కలిపి ఈ పేరు పెట్టారు. చరిత్రకారుల ప్రకారం.. రాతి యుగానికి ముందు మంచు యుగం, ఆ తర్వాత ఉష్ణయుగం ఉన్నాయి. ట్రయాసిక్ యుగంలో వేడి వాతావరణం కూడా ఉండేదని.. అప్పటి వాతావరణ మార్పులకు అనుగుణంగా డైనోసార్లు ఎలా అభివృద్ధి చెందాయనే దానిపై పరిశోధనలు జరుగుతున్నాయి. తెలంగాణలో లభించిన ఈ డైనోసార్ అవశేషాలు ఈ పరిశోధనలకు మరింత ఊతమిస్తాయి.

అయితే ఈ పరిశోదనలో వెల్లడైన డైనోసార్ దాదాపు 20 అడుగుల పొడవు ఉండేదని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. ఇది ట్రయాసిక్ యుగంలో భూమిపై తిరిగిన తొలి మాంసాహారి డైనోసార్లలో ఒకటిగా తెలుపుతున్నారు. ఈ ఆవిష్కరణ తెలంగాణ చరిత్రను మరింత లోతుగా అధ్యయనం చేయడానికి సహాయపడనుంది. భారతదేశంలో డైనోసార్ల ఆనవాళ్ళు చాలా చోట్ల బయటపడ్డాయి. ముఖ్యంగా మధ్యప్రదేశ్, గుజరాత్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కూడా వీటి అవశేషాలు ఎక్కువగా దొరికాయి. మధ్యప్రదేశ్ లోని బాగ్ లోయలో మొదటిసారిగా డైనోసార్ గుడ్లు కనిపించాయి. గుజరాత్‌లోని బాలాసినోర్ ప్రాంతం కూడా డైనోసార్ల శిలాజాలకు ప్రసిద్ధి. తెలంగాణలో ఇంతకు ముందు కూడా డైనోసార్ అవశేషాలు బయటపడ్డాయి. ఆదిలాబాద్ జిల్లాలో జురాసిక్ కాలానికి చెందిన సారోపాడ్ జాతి డైనోసార్ ఎముకలు లభించాయి. అయితే.. భూపాలపల్లిలో దొరికిన మలేరిరాప్టర్ కుట్టి అనే మాంసాహారి డైనోసార్ అవశేషాలు చాలా ప్రత్యేకమైనవి.

# ఉపాధి హామీ కూలీలకు శుభవార్త..



తెలంగాణ: కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లోని పని లేకు ఇంటి వద్ద ఉంటున్న వారి కోసం ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టింది. రోజువారీ కూలీ రూ. 307గా నిర్ణయించినప్పటి కీ.. కార్మికులకు తక్కువ మొత్తం అందుతోందనే ఆరోపణలు ఉన్నాయి. తెలంగాణ ప్రభుత్వం కార్మికులకు పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని ఆదేశించింది. కార్మికులు అనారోగ్యానికి గురైనా లేదా ప్రమాదానికి గురైనా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని అధికారులు స్పష్టం చేశారు. సమస్యల కోసం ప్రభుత్వం ఒక సహాయ కేంద్రం ఏర్పాటు చేసింది.

గ్రామీణ ప్రాంతాల్లోని పని లేక ఇంటి వద్దే ఉంటున్న ప్రజలకు ఉపాధి కల్పించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఉపాధి హామీ పథకం) ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద సంవత్సరానికి 100 రోజుల పని కల్పిస్తారు. దేశవ్యాప్తంగా అమలవుతున్నప్పటికీ, ఒక్కో రాష్ట్రంలో కూలీ రేట్లు వేర్వేరుగా ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం మాత్రం దేశవ్యాప్తంగా రోజువారీ కూలీగా రూ. 307 చెల్లించాలని నిర్దేశించింది. ఇటీవల కూలీ రేటును రూ. 300 నుంచి రూ. 307కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, చాలా మంది కూలీలకు ఈ మొత్తం అందడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. కూలీ డబ్బులు రూ. 307 అని చెబుతున్నా, కనీసం రూ. 200 కూడా ఇవ్వడం లేదని తెలంగాణలో ఉపాధి హామీ కార్మికులు వాపోతున్నారు. దీనిపై అధికారులు స్పందిస్తూ, పనిని బట్టి కూలీ చెల్లిస్తామని చెబుతున్నారు. తెలంగాణ గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖ ఉపాధి హామీ పథకం కార్మికులకు పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా.. వేసవి ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకుని.. ఉదయం 10 గంటలలోపు.. సాయంత్రం 4 గంటల తర్వాత మాత్రమే పని కల్పించాలని ఆదేశించింది.

కార్మికులందరూ నిర్ణీత సమయానికి పని ప్రదేశాలకు చేరుకునేలా అవగాహన కల్పించాలని.. పని ప్రదేశం 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉంటే, నోటిఫైడ్ కూలి రేటులో 10% అదనంగా చెల్లించాలని అధికారులు తెలిపారు. పని ప్రదేశంలో టెంట్ వేయాలని.. ప్రతి కార్మికుడికి 5 లీటర్ల తాగునీరు, ప్రథమ చికిత్స కిట్ అందుబాటులో ఉంచాలని, ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇవ్వాలని.. కార్మికులు అనారోగ్యానికి గురైనా లేదా ప్రమాదానికి గురైనా వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించాలని అధికారులు స్పష్టం చేశారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కార్మికులు రోజుకు నిర్ణీత పరిమాణంలో పని చేస్తే.. కేంద్రం నిర్ణయించిన రూ. 307 కూలి చెల్లించాలని సూచించారు. ఉపాధి హామీ పథకం అమలులో సమస్యలను తెలియజేయడానికి ప్రభుత్వం హైదరాబాద్‌లో ఒక సహాయ కేంద్రం ఏర్పాటు చేసింది. కార్మికులు 1800 200 1001 టోల్-ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి తమ సమస్యలను తెలియజేయవచ్చు.

# రేషన్ బియ్యం అమ్ముకుంటున్నారా..

తెలంగాణ: పేద ప్రజల ఆకలి తీర్చాలనే సంకల్పంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. మొదట్లో సరఫరా చేసిన దొడ్డు బియ్యంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయి. ఈ అవకతవకలకు అడ్డుకట్ట వేయాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీని ప్రారంభించింది. అయినప్పటికీ.. అక్రమార్కుల తీరు మాత్రం మారలేదు. వారు ఇప్పటికీ అడ్డదారులు వెతుక్కుంటూ, తమ పని కానిచ్చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు.

బియ్యం వద్దనుకునే లబ్ధిదారులు డీలర్లతో ముందుగానే ఒక అవగాహనకు వస్తారు. లబ్ధిదారులు దుకాణానికి వెళ్ళిన వెంటనే.. డీలర్ వారికి బియ్యం కావాలా, డబ్బులు కావాలా అని అడిగి, ఏదో ఒకటి గుట్టుచప్పుడు కాకుండా సర్దుబాటు చేస్తారు. కొందరు లబ్ధిదారులు బయోమెట్రిక్ యంత్రంపై వేలిముద్ర వేసి డబ్బులు తీసుకుంటున్నారు. దొడ్డు బియ్యం తరహాలోనే సన్న బియ్యంలో కూడా అక్రమాలు కొనసాగు తున్నాయి. సన్న బియ్యం రుచిగా లేవని కొందరు, దొడ్డు బియ్యం తింటేనే కడుపు నిండుతుందని నమ్మే శ్రామికులు వాటిని దళారులకు కిలోకు రూ. 25-30 చొప్పున అమ్ముకుంటున్నారు. ఈ పరిస్థితి చాలా ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. ఈ అక్రమాలలో డీలర్ల తప్పు ఎంత ఉందో, లబ్ధిదారుల ప్రమేయం కూడా అంతే స్థాయిలో ఉందని చెప్పవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వాటిలోని లోపాలు, పర్యవసానాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తే ఇలాంటి అక్రమాలను నివారించవచ్చు.

మంచిర్యాల జిల్లా, తాండూరు మండలం లోని అచ్చలాపూర్‌లో.. అధికారులు 11 మంది లబ్ధిదారుల రేషన్ కార్డులను రద్దు చేశారు. వీరు దళారులకు బియ్యం విక్రయించినట్లు గుర్తించారు. ప్రస్తుత పరిస్థితుల్లో.. రేషన్ కార్డు ఒక ముఖ్యమైన పత్రంగా పరిగణించబడుతోంది. అనేక సంక్షేమ పథకాలకు ఇది ప్రామాణికంగా ఉపయోగపడుతుంది. అలాంటిది రద్దు అయితే.. లబ్ధిదారులు అనేక పథకాలు కోల్పోవాల్సి వస్తుంది. కళ్యాణలక్ష్మి, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇళ్ళు, పింఛన్లు, ఆదాయ ధ్రువీకరణ పత్రం..ఇతర ముఖ్యమైన పత్రాల కోసం కూడా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. కాబట్టి, లబ్ధిదారులు ప్రభుత్వ సంక్షేమ పథకాలను సక్రమంగా వినియోగించుకుంటేనే ప్రయోజనకరంగా ఉంటుంది. అక్రమాలకు పాల్పడే రేషన్ డీలర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరిస్తామని నిర్మల్ జిల్లా ఇన్చార్జి డిఎస్‌ఓ కోమల్ రెడ్డి హెచ్చరించారు. బియ్యం విక్రయిస్తే రేషన్ కార్డులను రద్దు చేయడంతో పాటు చట్టపర మైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు.

వేగుచుక్క

# ‘ఆంధ్రా కింగ్ తాలుకా’ గ్లింప్స్..



చాలా రోజులకు రామ్ మళ్లీ ఓ ప్రేమ కథలో నటిస్తున్నట్టుగా ఉంది. ఇన్నాళ్లు మాస్ మంత్రం జపిస్తూ గుబురు గడ్డంతో కనిపించేవాడు. కానీ ఈ సారి స్లిమ్ అండ్ క్లీన్ లుక్‌లో అమ్మాయిల మనసు దోచే మునుపటి రామ్ కనిపించబోతోన్నాడు. రామ్, భాగ్య శ్రీ కాంబోలో మహేష్ బాబు. పి తెరకెక్కిస్తున్న సినిమాకు సంబంధించిన ‘ఆంధ్ర కింగ్ తాలుకా’ అంటూ టైటిల్ గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు. ఈ గ్లింప్స్‌లో సినిమా కాన్సెప్ట్ ఏంటో కూడా చెప్పినట్టు అనిపిస్తుంది. సినిమా థియేటర్.. టికెట్ల కోసం పలుకు బడిని వాడటం.. ఎమ్మెల్యే, పోలీస్ తాలుకా అంటూ ఇలా టికెట్లు తీసుకుంటూ ఉండటం.. ఆంధ్రా కింగ్ సూర్య సినిమా అంటే మామూలు విషయమా? అని చెప్పడం.. మన హీరో ఎంట్రీ ఇచ్చి ఫ్యాన్ అని చెప్పి.. ఆంధ్ర కింగ్ తాలుకా అని యాభై టికెట్లు తీసుకోవడవం వంటివి చూస్తుంటే నిజంగానే ఇదొక ఫ్యాన్ బయోపిక్‌లానే అనిపిస్తోంది.

చూస్తుంటే ఆంధ్రా కింగ్ తాలుకా అని ఏదో తెలుగు హీరోని పెట్టకుండా ఉపేంద్రను పెట్టారు. నిజంగా ఒక వేళ తెలుగు హీరోని రిఫరెన్సుగా తీసుకుని పెట్టి ఉంటే మాత్రం పెద్ద రచ్చే జరిగేది. ఆంధ్రా కింగ్ అని పవన్ కళ్యాణ్ అంటే మహేష్ బాబు ఫ్యాన్స్.. మహేష్ బాబుని ఆంధ్ర కింగ్ అని అంటే పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ వార్‌కి దిగేవారు. ఇక ఇలా తెలుగులో ఏ హీరోని రిఫరెన్సుగా తీసుకున్నా దెబ్బ పడేది. అందుకే మేకర్లను ఉపేంద్రను తీసుకొచ్చి ఓ కల్పిత పాత్రను వేయించారనిపిస్తోంది.

అసలే భాగ్య శ్రీకి మిస్టర్ బచ్చన్ రిమార్క్ ఉండిపోయింది. గ్లామర్ బాగానే ఉన్నా కూడా లక్ అంతగా లేనట్టుగా ఉంది. మిస్టర్

బచ్చన్ బ్లాక్ బస్టర్ అయి ఉంటే భాగ్య శ్రీకి మరిన్ని ఆఫర్లు వచ్చి ఉండేవి. మరి రామ్‌తో చేస్తున్న ఈ మూవీ అయినా భాగ్య శ్రీ ఫేట్ మారుస్తుందేమో చూడాలి. ఇక ఉపేంద్ర పాత్ర ఇందులో ఎంత లెంగ్త్ ఉంటుందని చూడాలి. రామ్ బర్త్ డే సందర్భంగా వదిలిన ఈ గ్లింప్స్ అయితే అతగాడి అభిమానుల్లో ఉత్సాహం, ఊపు నింపేలానే కనిపిస్తోంది. ఈ చిత్రాన్ని మైత్రి మూవీస్ భారీ ఎత్తున నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. త్వరలోనే రిలీజ్ డేట్‌ను ప్రకటించనున్నారు.



# ఏమిటీ వాగుడు? ఏకిపారేస్తున్న నెటిజన్లు



‘బేబీ’ నిర్మాత ఎస్‌కేఎన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ‘చసింగిల్’ సినిమా ప్రమోషన్లలో భాగంగా హీరోయిన్ కేతిక శర్మ గురించి ఆయన చేసిన కామెంట్స్ వివాదాస్పదంగా మారాయి. బాత్‌రూమ్ సింగర్ అంటూ ఆమెను ఉద్దేశించి మాట్లాడిన మాటలపై నెటిజన్లు మండిపడుతున్నారు. ఇది కావాలని చేశారో లేక అనుకోకుండా జరిగిందో తెలియదు కానీ, ఈ వ్యాఖ్యలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. గతంలో కూడా ఎస్‌కేఎన్ ఇలాంటి వివాదాల్లో చిక్కుకున్నారు. ఈరోజుల్లో సినిమాని జనాల్లోకి తీసుకెళ్లడానికి రకరకాల ప్రమోషనల్ స్ట్రాటజీలు ఫాలో అవ్వాల్సి వస్తోంది. రెగ్యులర్ గా ఏదో ఇంటర్వ్యూలు ఇచ్చామా, ప్రెస్ మీట్స్ పెట్టామా, థియేటర్లు విజిట్ చేశామా అన్నట్లు కాకుండా.. సంథింగ్ డిఫరెంట్ అనేలా ఏదైనా కొత్తగా చేస్తేనే ఆ సినిమా ఆడియన్స్ దృష్టిలో పడుతుంది. ఈ క్రమంలో కొన్ని చిత్రాలు వివాదాలతోనూ వార్తల్లో నిలుస్తుంటాయి. కావాలని అలా చేస్తారో, అనుకోకుండా అలా జరుగుతుందో తెలియదు కానీ.. ప్రీరిలీజ్ ఈవెంట్లలో, ఇంటర్వ్యూలలో చిత్ర బృందం మాట్లాడే మాటలు కాంట్రవర్సీ అవుతుంటాయి. ఇప్పుడు తాజాగా నిర్మాత ఎస్‌కేఎన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలపై పెద్ద ఎత్తున విమర్శలు వస్తున్నాయి. శ్రీవిష్ణు, కేతిక శర్మ, ఇవానా హీరో హీరోయిన్లుగా నటించిన రీసెంట్ మూవీ ‘చసింగిల్’. ఇటీవలే థియేటర్లలో విడుదలైన ఈ కామెడీ ఎంటర్టైనర్ కి ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. పోస్ట్ రిలీజ్ ప్రమోషన్స్ లో భాగంగా గీతా ఆర్ట్స్ కాంపౌండ్ కి చెందిన ప్రొడ్యూసర్ ఎస్‌కేఎన్ తో చిత్ర యూనిట్ చిట్ చాట్ నిర్వహించింది. ఇందులో హీరో హీరోయిన్లతో పాటుగా కమెడియన్ వెన్నెల కిషోర్ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హీరోయిన్ బాత్ రూమ్ కి యాక్సెస్ ఉండదంటూ చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

‘రొమాంటిక్’ మూవీ ప్రమోషన్స్ లో కేతిక శర్మను హీరో ప్రభాస్ ఓ పాట పాడమని అడగ్గా.. తానొక బాత్ రూమ్ సింగర్ అని చెబుతుంది. ఇదే విషయాన్ని ఎస్‌కేఎన్ ప్రస్తావిస్తూ.. “అప్పుడెప్పుడో మా రాజాసాబ్ ప్రభాస్ ఇంటర్వ్యూ చూసాను. మీరు బాత్ రూమ్ సింగర్ అని తెలిసింది. మీ బాత్ రూమ్‌లోకి ఎలాగూ మాకు యాక్సెస్ ఉండదు కాబట్టి, మీరు ఇక్కడికి వచ్చారు కనుక ఒక సాంగ్ పాడితే మేమందరం హ్యాపీగా ఫీల్ అవుతాం” అని కేతికతో అన్నారు. దీంతో పక్కనే ఉన్న వెన్నెల కిషోర్ అందుకుం టూ.. మేమేమో కానీ, నువ్వైతే హ్యాపీగా ఫీల్ అవుతావని కౌంటర్ వేసాడు. నువ్వే తెచ్చావ్ కదా హార్ట్‌లో వైబ్రేషన్ అంటూ కేతిక ఓ సాంగ్ పాడగా.. “హే.. నాకేమీ సంబంధం లేదు” అంటూ ఎస్‌కేఎన్ సిగ్గు పడుతూ అన్నారు. పాట బాగా పడిందని ఆమెను మెచ్చుకున్నారు. ఇదే ఇంటర్వ్యూలో తనకు అమ్మాయిలతో కంఫర్ట్ ఎక్కువ అని కూడా నిర్మాత వ్యాఖ్యానించారు.

# బెల్లంకొండ శ్రీనివాస్‌పై కేసు నమోదు



బెల్లంకొండ శ్రీనివాస్ మీద పోలీసులు కేసు నమోదు చేసినట్టుగా సమాచారం. రాంగ్ రూట్లో రావడమే కాకుండా, ట్రాఫిక్ పోలెసుతో వాగ్వాదానికి దిగాడు. దీంతో అతని మీద జూబ్లిహిల్స్ పోలీసు స్టేషన్‌లో కేసు ఫైల్ అయినట్టుగా తెలుస్తోంది. దీంతో భైరవం ప్రమోషన్స్‌కి ఏమైనా పుల్ స్టాప్ పడుతుందా? లేదంటే ఇదంతా కూడా భైరవం మూవీ ప్రమోషన్స్‌లో భాగమా? అన్నది తెలియాల్సి ఉంది. ఏది ఏమైనా బెల్లంకొండ శ్రీను మాత్రం ఇప్పుడు వార్తల్లో నిలుస్తున్నాడు.

భైరవం మూవీతో ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న బెల్లంకొండ శ్రీనివాస్ చుట్టూ ఓ కేసు చుట్టుకునేలా ఉంది. బెల్లంకొండ శ్రీను రాంగ్ రూట్‌లో రావడం, ట్రాఫిక్ పోలీస్‌తో వాగ్వాదం దిగడం అందరికీ తెలిసిందే. ఇక ఇప్పుడు ఈ ఘటన మీద పోలీసులు కేసు నమోదు చేసినట్టుగా సమాచారం. బెల్లంకొండ శ్రీను తన ఇంటికి వెళ్తున్న క్రమంలో జర్నలిస్ట్ కాలనీ వద్ద ఈ ఘటన జరిగింది. రాంగ్ రూట్‌లో వస్తున్న బెల్లంకొండను పోలీస్ కానిస్టేబుల్ వారించినట్టుగా తెలుస్తోంది.

ఈనెల 13న రోడ్ నెంబర్ 45 మీదుగా జూబ్లీహిల్స్ జర్నలిస్ట్ కాలనీలోని తన ఇంటికి బెల్లకొండ శ్రీనివాస్ వెళ్తున్నాడట. ఆ టైంలోనే జర్నలిస్ట్ కాలనీలోని చౌరస్తా వద్ద రాంగ్‌రూట్‌లో వెళ్లేందుకు హీరో ట్రై చేశాడు. అదే సమయంలో అక్కడే ట్రాఫిక్ విధులు నిర్వహిస్తున్న నరేష్ అనే కానిస్టేబుల్ బెల్లంకొండ శ్రీనివాస్ వాహనాన్ని అడ్డుకున్నట్టుగా తెలుస్తోంది. రాంగ్ రూట్‌లో వెళ్లొద్దంటూ హీరోకి ఆ కానిస్టేబుల్ సూచించాడట. కానిస్టేబుల్ చెబుతున్నప్పటికీ హీరో మాత్రం మాట వినలేదు. అలా రాంగ్ రూట్‌లోనే ముందుకు వెళ్లేందుకు హీరో ప్రయత్నించాడు. ఈ క్రమంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు బెల్లంకొండ శ్రీనివాస్‌కు మధ్య కొంత వాగ్వివాదం చోటు చేసుకుంది. ఇక ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తే సీసీటీవీ ఫుటేజీ పరిశీలించి కేసు నమోదు చేసినట్టుగా తెలుస్తోంది.

బెల్లంకొండ శ్రీనివాస్ ప్రస్తుతం భైరవం అనే సినిమాతో బిజీగా ఉన్నాడు. ఈ చిత్రంలో నారా రోహిత్, మంచు మనోజ్, బెల్లంకొండ కలిసి నటించారు. ఈ మూవీకి విజయ్ కనకమేడల దర్శకత్వం వహించాడు. ఈ సినిమాను మే 30న ఆడియెన్స్ ముందుకు తీసుకు రాబోతోన్నారు. ఈ క్రమంలో రిలీజ్ చేసిన దమ్ దమ్మారే పాట అందరినీ ఆకట్టుకుంది. ఇక ప్రమోషనల్ ఇంటర్వ్యూలు కూడా హీరోలు షురూ చేశారు. మిడ్ రేంజ్ హీరోల మల్టీ స్టారర్ ఎలా ఉంటుందో.. ఆడియెన్స్‌ని థియేటర్లకు రప్పిస్తారో లేదో చూడాలి. అసలే ఈ సమ్మర్ అంతా కూడా సో సోగా సాగుతున్న సంగతి తెలిసిందే. సరైన బ్లాక్ బస్టర్ హిట్ మాత్రం పడటం లేదు. హిట్ 3కి మంచి వసూళ్లు వస్తున్నాయని అంతా అనుకున్నారు. కానీ వెస్ట్ డిస్ట్రిబ్యూటర్ చేసిన కామెంట్లతో హిట్ 3 మీద అందరికీ అనుమానాలు పుట్టుకొచ్చాయన్న సంగతి తెలిసిందే.



# సమంత డేటింగ్ రూమర్స్.. రాజ్ భార్య పోస్ట్ వైరల్

స్టార్ హీరోయిన్ సమంత రూత్ ప్రభు, ‘ఫ్యామిలీ మ్యాన్’ డైరెక్టర్ రాజ్ నిడిమోరు గురించి కొంతకాలంగా సోషల్ మీడియాలో పలు రకాల వార్తలు చక్కర్లు కొడుతోన్న సంగతి తెలిసిందే. ఇటీవల రెగ్యులర్ గా కలిసి కనిపించడంతో వీరిద్దరూ డేటింగ్ లో ఉన్నారనే రూమర్స్ ప్రచారంలోకి వచ్చాయి. ‘శుభం’ సినిమా సెట్స్ లో తరచుగా మీట్ అవుతుండటం ఈ పుకార్లకు మరింత ఊతం ఇచ్చింది. ఇలాంటి టైంలో రాజ్ నిడిమోరుతో కలిసి దిగిన ఫొటోలను సామ్ ఇన్‌స్టాలో షేర్ చేయడం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. ఈ నేపథ్యంలో రాజ్ భార్య ఇన్‌స్టాలో పెట్టిన ఓ పోస్ట్ వైరల్ అవుతోంది.

‘శుభం’ సినిమా మంచి విజయం సాధించిందంటూ బుధవారం సమంత ఇన్స్టాగ్రామ్ లో ఓ పోస్ట్ పెట్టింది. ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ అద్భుతమైన ప్రయాణం ప్రారంభమైందంటూ.. రాజ్ నిడిమోరు, చిత్ర బృందంతో కలిసి దిగిన ఫొటోలను సామ్ పంచుకుంది. వాటిల్లో విమానంలో రాజ్ భుజంపై సమంత తల ఆనించి కూర్చున్నట్లు ఓ సెల్ఫీ కూడా ఉంది. దీంతో వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని సోషల్ మీడియా కోడై కూసింది.

అయితే సరిగ్గా అదే సమయంలో రాజ్ నిడిమోరు సతీమణి శ్యామాలి ఇంస్టాగ్రామ్ స్టోరీలో ఓ సందేశాత్మక పోస్ట్ షేర్ చేసింది.

“నా గురించి ఆలోచించేవారు. నన్ను చూసేవారు.. నాతో మాట్లాడేవారు.. నా గురించి మాట్లాడేవారు.. నా గురించి వినేవారు.. వినిపించేవారు.. నా గురించి చదివి, నా గురించి వ్రాసేవారు.. ఈ రోజు నన్ను కలిసే ప్రతి ఒక్కరికీ నేను ప్రేమ, ఆశీస్సులను పంపుతున్నా” అనే కొటేషన్ ను శ్యామాలి తన స్టోరీలో పోస్ట్ చేసింది. ఇక్కడ ఆమె ఎవరినీ ట్యాగ్ చేయలేదు.. ఎవరి పేరునూ ప్రస్తావించలేదు. అయినప్పటికీ రాజ్ నిడిమోరుతో సమంత ఫోటోను షేర్ చేసిన రోజే ఆ పోస్ట్ రావడంతో నెట్టింట వైరల్‌గా మారింది. గత కొంతకాలంగా ఇన్‌స్టాలో ఎలాంటి పోస్ట్ షేర్ చేయని శ్యామాలి.. ఇప్పుడు ఉన్నట్టుండి ఇలాంటి సందేశం ఎందుకు షేర్ చేసిందా? అని నెటిజన్లు డిస్కషన్ మొదలుపెట్టారు.

శ్యామాలి విషయానికి వస్తే.. ఆమె కూడా సినీ ఇండస్ట్రీలో రాణిస్తోంది. రాకేష్ ఓంప్రకాష్ మెహ్రా, విశాల్ భరద్వాజ్ వంటి బాలీవుడ్ అగ్ర దర్శకుల దగ్గర డైరెక్షన్ డిపార్ట్మెంట్ లో పని



చేసింది. ‘రంగ్ దే బసంతి’, ‘ఓంకార’, ‘ఏక్ నోదిర్ గోల్పో’ వంటి చిత్రాలకు క్రియేటివ్ కన్సల్టెంట్‌గా, స్క్రిప్ట్ రైటర్ గా వర్క్ చేసినట్లు తెలుస్తోంది. 2015లో రాజ్ నిడిమోరుతో శ్యామాలి వివాహం జరిగింది. తాను రూపొందించే చిత్రాలకు క్యాస్టింగ్ విషయంలో తన భార్య సహాయం చేస్తుందని రాజ్ గతంలో పలు ఇంటర్వ్యూల్లో చెప్పారు. అయితే రాజ్ – శ్యామాలి విడిపోతున్నారని కొన్ని రోజుల క్రితం రూమర్స్ వినిపించాయి. ఇంతలోనే రాజ్ – సమంత డేటింగ్ రూమర్స్ పుట్టుకొచ్చాయి.

# దాదాసాహెబ్ ఫాల్కేగా...

మ్యాన్ ఆఫ్ మాసెస్ ప్రస్తుతం ఎన్టీఆర్ వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ‘వార్ 2’తో బాలీవుడ్ లోకి అడుగుపెడుతున్న తారక్.. సలార్, చిత్రాల దర్శకుడు ప్రశాంత్ నీల్ తో ‘డ్రాగన్’ మూవీ చేస్తున్నారు. దీని తర్వాత యంగ్ టైగర్ చేయబోయే రెండు ప్రాజెక్ట్స్ పై క్లారిటీ వచ్చేసింది. అయితే ఇప్పుడు వినిపిస్తున్న వార్త ఏంటంటే, ఎన్టీఆర్ ఓ బయోపిక్ లో నటించబోతున్నారట. జూనియర్ ఎన్టీఆర్ లైనప్ లో నాలుగు క్రేజీ ప్రాజెక్ట్స్ ఉన్నాయి. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ‘డ్రాగన్’ మూవీలో నటిస్తున్నారు. ఇప్పటికే అయాన్ ముఖర్జీ డైరెక్షన్ లో ‘వార్ 2’ సినిమా షూటింగ్ కంప్లీట్ చేశారు. ఇది ఆయనకు బాలీవుడ్ డెబ్యూ. హృతిక్ రోషన్ తో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంటున్నారు. ఆగస్టు 14న ఈ సినిమా రిలీజ్ కానుంది. ఇదే క్రమంలో కొరటాల శివతో ‘దేవర 2’ తెరకెక్కనుంది. తమిళ దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ తో ఓ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లుగా వార్తలు వస్తున్నాయి. అయితే తారక్ త్వరలోనే ఓ బయోపిక్ లో నటించే అవకాశం ఉందని కథనాలు చక్కర్లు కొడుతున్నాయి.

భారతీయ చలన చిత్ర పరిశ్రమ ప్రస్థానాన్ని ఆవిష్కరిస్తూ రెండేళ్ల కిందట ‘మేడ్ ఇన్ ఇండియా’ అనే సినిమాని అనౌన్స్ చేశారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమౌళి సమర్పణలో నితిన్ కక్కర్ ఈ చిత్రానికి దర్శకత్వం వహించనున్నారు. మాక్స్ స్టూడియోస్, షోయింగ్ బిజినెస్ బ్యానర్లపై వరుణ్ గుప్తా, ఎస్.ఎస్.కార్తికేయ ఈ ప్రాజెక్ట్ ను నిర్మిస్తారని తెలిపారు. దీనికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలో వెల్లడిస్తామని పేర్కొన్నారు. కానీ ఆ తర్వాత ఈ సినిమా గురించి ఎక్కడా మాట్లాడుకోలేదు. అయితే ఇప్పుడు ఉన్నట్టుండి ఇందులో ఎన్టీఆర్ నటిస్తారని బాంబే మీడియాలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.

